**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది: 22-02-2017.**

# రోడ్డు రిపేరు నిమిత్తం ట్రాఫిక్ మళ్ళింపులు

కనకదుర్గ గుడి టోల్ గేటునుంచి కుమ్మరిపాలెం సెంటర్ వరకు ఉన్న రోడ్డును నెషనల్ హైవే అధారిటీవారు రిపేర్ల నిమిత్తం ఈ రోజు అనగా ది.22.02.2017 అర్ధరాత్రి నుండి 30 రోజుల (నెలరోజుల) పాటు మూసివేయడం జరుగుతుంది. ఈ 30 రోజుల పాటు ఎటువంటి వాహనాల రాకపోకలను ఇటువైపునుండి అనుమతించబడవు.

ఇందుమూలంగా విజయవాడ నగర ప్రజలు విధ్యాదర పురం, ఇబ్రహింపట్నం వైపు ప్రయణంచేయాలనుకున్నవారు ఈ క్రింది మార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.

1. వయా బి.ఆర్.పి రోడ్డు – వి.జి.చౌక్ – చిట్టినగర్ – సొరంగం మార్గం
2. వయా యర్రకట్ట – సొరంగం మార్గం
3. వయా వై.వి.రావు ఎస్టేట్ – సి.వి.ఆర్ ఫ్లైఓవర్ – సితారా జంక్షన్.

ఇబ్రహింపట్నం విధ్యాదర పురం వైపునుండి విజయవాడ నగరంలోకి వచ్చే ద్విచక్ర వాహనాలు పైమార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.

ఇబ్రహీంపట్నం గొల్లపూడి వైపునుండి విజయవాడకు వచ్చే కార్లు మరియు త్రిచక్ర వాహనాలు ఈ క్రింది తెలిపిన మార్గాల ద్వారా తమ గమ్య స్తానాలకు చేరుకోవచ్చును.

1. గొల్లపూడి సెంటర్ – సితారా జంక్షన్ – సి.వి.ఆర్ ఫ్లైఓవర్ – మిల్క్ ఫ్యాక్టరీ – చిట్టి నగర్ –వి.జి.చౌక్ – పంజా సెంటర్ – రైల్వే వెస్ట్ బుకింగ్ రోడ్డు – లోబ్రిడ్జి.

2. గొల్లపూడి సెంటర్ – సితారా జంక్షన్ – సి.వి.ఆర్ ఫ్లైఒవర్ – వై.వి.రావు ఎస్టేట్ – పైపుల రోడ్డు – సింగ్ నగర్ ఫ్లైఓవర్ – బి.ఆర్.టి.ఎస్ రోడ్డు.

ఈ ట్రాఫిక్ మళ్ళింపులను ఈ రోజు అనగా ది.22.02.2017 అర్ధరాత్రి నుండి నెల రోజుల పాటు అమలులో ఉంటాయి.

విజయవాడ ప్రజలు ఈ ట్రాఫిక్ మళ్ళింపులు గమనించి పోలీసువారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

--xx--